ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 26, సెప్టెంబరు, 2014

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శనివారం సాయంత్రం 6 గంటలకు నారాయణగూడ లోని పద్మశాలి భవన్‌లో ఆవిష్కరిస్తారు. సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పిస్తారు. స్వాతంత్ర్యోధ్యమంలో, తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలతో కూడిన పోరాటం చేసారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ సమాజానికి బాపూజీ ఎప్పటికి స్ఫూర్తిగా నిలుస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

---

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-2 26, సెప్టెంబరు, 2014

గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ క్యాన్సర్ కేర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు.

---

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-2 26, సెప్టెంబరు, 2014

హైదరాబాద్ పూరాణా హవేలిలోని సిటి సివిల్ కోర్టు స్థాపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం 4 గంటలకు అక్కడ నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పాల్గొంటారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.